# హరిజన శతకము



వైద్యవిద్వాన్

కుసుమ ధర్మన్న కవి

# హరిజన శతకము

(ఐదవ కుసుమము)

శ్లోకార్థేన ప్రవక్ష్యామి I యదుక్తం గ్రంథకోటిభిః

పరోపకారః పుణ్యాయ I పాపాయ పరపీడనం ||


గ్రంథకర్త:

వైద్యవిద్వాన్

# కుసుమ ధర్మన్నకవి

'కుసుమ కుటీరము' రాజమండ్రి.

కార్యదర్శి:

తూర్పు గోదావరి జిల్లా,

అస్పృశ్యతానివారణ సంఘం.



## హైదరాబాద్ బుక్ ట్రస్ట్

ధర :

ప్రథమ ముద్రణ : జూలై, 2003

ప్రతులకు, వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్, ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్,
గుడిమల్కాపూర్, హైదరాబాద్ – 28, ఫోన్ : 23521849

ముద్రణ : నవ్య ప్రింటర్స్, సోమాజిగూడ, హైదరాబాద్.
ఫోన్: 23314147

# "వైద్యవిద్వాన్" కుసుమ ధర్మన్న కవి

పశ్చిమగోదావరి మండల ప్రథమ ఆదిమాంధ్ర మహాజన

సభాధ్యక్షులు, ఏలూరు (27–12–1925)



Vaidya Vidwan

# K.DHARMANNA KAVI,

President:

The First West Godavari District

Audi Andhra Conference, Ellore, (1925)

# హరిజన శతకము

క.	"వినఁదగు నెవ్వరు సెప్పిన

విని నంతనె వేగపడక వివరింపఁదగున్;

కని కల్ల నిజము దెలిసిన

మనుజుఁడె పో నీతిపరుఁడు మహిలో సుమతీ!"

వైద్య విద్వాన్

# కుసుమ ధర్మన్న కవి విరచితము

మొదటికూర్పు : 5000

1933

పబ్లిషర్స్

**పతితపావనమూర్తి, జగన్మోహన్దాస్**

(కుసుమ సోదరులు)

పుస్తకము యొక్క అన్ని హక్కులు కుసుమకవివే.

వెల 2 అణాలు

# రెండు మాటలు

స్వకులమున కాపాడించిన హైన్యత హృదయమునకు నాటి వేధించుటచే దానిని నివారించుటయే జీవితోద్దేశముగానెంచి యీ శతకమును నాశక్తికొలది వ్రాసితినేగాని, నాకు పాండిత్యము గలదనియు, సంఘుసంస్కరణమునందు జ్ఞానము గలదనియు గాదు.

విద్యావిహీనులగు నాజాతీయుల కిది తేట తెల్లముగా నర్థమగుటకును, రసపుష్టి కొరకును, అవసరమని తోచినచోట్ల భాషాసంధి నియమములను పాటించలేదు.

– గ్రంథకర్త.

# పీఠిక

'హరిజన శతక' మను నీ చిన్న పుస్తకమునకు బీఠికను వ్రాయుటకు నేను సంతోష పూర్వకముగా నంగీకరించితిని. అందులకు రెండు కారణములు గలవు. మొదటిది కేవల కుక్షింభరులై హీనమగు జీవితమును గడుపుచు, నిమ్నతములని పిలువబడు జాతికి జెందిన యొక యువకుడు చక్కని భాషా పరిచయమును, కవితా శక్తిని సంపాదించి వానిని జాత్యుద్ధరణమునకై వినియోగించుచు, నీ పుస్తకము నొక సాధనముగా నెంచుట. రెండవ కారణము అస్పృశ్యతానివారణమునకై నేడుగల యవసరము. మానవ జన్మమెత్తిన బ్రతివానికిని స్వేచ్ఛ ననుభవించుటకు హక్కుగలదు. కొంతవరకును వ్యక్తి సాంఘీకాభిప్రాయములకు కట్టుపడి యుండును. ఏ కారణముచేనైనను, అతడు సాంఘీకనియమమును దప్పినచో వానిని బహిష్కరించుటచేగాక, బోధనా పూర్వకముగనే సంఘము సంస్కరింపవలసియున్నది.

గుణకర్మములను బట్టియే వర్ణవిభజనము గావింపబడెనని గీతావాక్యము. సద్గుణములను, సత్కర్మములను బోధించి యాదీనులగు హరిజనుల నుద్ధరింపవలసియున్నది. ఈ చిన్న పుస్తకమున గ్రంథకర్తచే నేడు హరిజనులకు గల కష్ట నిష్ఠురములు, చక్కగ వివరింపబడినవి. స్వజాతీయులకే గ్రంథముద్బోధకముగ నుద్దేశింపబడినది. అంతియగాని యేవిధమగు దూషణము నిందుమూలమున నుద్దేశింపబడలేదు. పామరజనబోధ్యముగ నుండుటకై జాతీయులచ్చటచ్చట వాడబడినవి. శైలి మృదు మధురముగ నున్నది. కవిత సహజము. ఈ గ్రంథకర్త యింకననేక విధముల స్వజాతీయులకు సేవజేసి తన జీవితమును సార్థక మొనర్చుకొనుగాక, హరిజనులితర జాతుల వారితో నన్ని ముల తుల్యులగుదురు గాక.

ఇట్లు సజన విధేయుడు

**మారేమండ రామారావు**, ఎం.ఏ. బి.ఇ.డి.

సంపాదకుడు – కాకతీయ సంచిక

ఆంధ్రేతిహాస పరిశోధక మండలి సభ్యుడు

# సూచన

హరిజనులనబడువారు నైజాం రాజ్యమున ఆదిహిందువులనియు, ఆంధ్ర రాష్ట్రమందు ఆదిమాంధ్రులు, మాల లనియు పిలువబడుచున్నారు. హరిజన శబ్దము పట్టణములందేగాని పల్లెటూళ్ళలో అందు ముఖ్యముగా హరిజనులలో నంతగా వ్యాప్తిలో నుండకపోవుటచే నీ శతకమున కడపాదమగు మకుటము నాయా ప్రాంతముల వారి కవసరమని తోచినచో దదనుగుణ్యమున నీ క్రింది విధముగా చదువుకొనవచ్చును.

ఆలకింపుమయ్య * హరిజనుండ

ఆలకింపుమయ్య * ఆదిహిందు

ఆలకింపుమయ్య * ఆదిమాంధ్ర

ఆలకింపుమయ్య * మాలవీర్య

నైజాం దేశమందు ఆది హిందువులనబడు హరిజనులు తమ రాజభాషయగు నుర్దూనే గాక మాతృభాషయగు నాంధ్రముగూడ మాట్లాడుట, చదువుట నెఱుగు మీరు.

# హెచ్చరిక

ప్రియ హరిజన సోదరా! నీవు హీనజాతి వాడవా? బానిసవా? పరులకు దాస్యము జేయుటకు భగవంతుడే నిన్నిట్లు విధించినాడా? ఆహా! ఏమి యీ నిరంకుశత్వము?

దయామయుడగు సర్వేశ్వరు డెన్నడైన నిట్టి దుర్మార్గమునకు, పక్షపాతమునకు పాల్పడునా? జాతిమతదేశభేదములను తాను పాటించునా?

స్వార్థపరుడై నరుడే నీకీవిషము ఉగ్గుపాలతోబోసి, మోసపుచ్చి, నిన్ను తనదాసానుదాసునిగా జేసికొని, బంధించి యున్నాడని నేటికైనను గ్రహించితివా? అయినచో,

మేలుకొనుమయ తరుణము మించకుండ

జన్మహక్కులకై పోరు సల్పుమిపుడె

హక్కుకై ప్రాణమిడుట ద్రోహంబుకాదు

స్వర్గపదమని నమ్ముము స్వాంతమందు.

(మీ సేవకుఁడు కుసుమకవి)

# దైవస్తుతి

'బ్రహ్మా కృపాహికేవలం'

శ్లో॥ నత్వహం కామయే రాజ్యం

న స్వర్గం నా పునర్భవం .. కామయే దుఃఖతప్తానాం

ప్రాణి నా మార్తి నాశనమ్॥

తా॥ నేను రాజ్యమును గోరుటలేదు. స్వర్గమునభిలషించుటలేదు. జన్మరాహిత్యమును వాంఛించుటలేదు. సర్వదా దుఃఖితులును దీనులును అగు ప్రాణులయొక్క ఆర్తిని మాన్ప కోరుచున్నాను.

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం

న్యాయేన మార్గేణ మహిం మహీశాః

గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం

లోకాః సమస్తాః సుఖినోభవన్తు॥

తా॥ న్యాయమార్గముచే రాజులు భూమిని పరిపాలింతురుగాక! ప్రజలకు న్యాయము చేకూరుగాక! నిత్యమును దీనులకు జ్ఞానులకు కల్యాణ మగుగాక!

(ఓం తత్సత్)

# అవతారిక

యోగ్యులకు శిక్ష, మరి యయోగ్యులకు రక్ష,

ఏమి యీవైపరీత్యము! సృష్టికర్త

కలడె? ఉన్నచో, వానికిఁ గలదె బుద్ధి?

అని వితర్కింతు లోకంబు నరయుకొలఁది

తే. అకట! ప్రతికార్యమును మంచికనియె జరపు

సర్వసముఁడగు దేవునిఁ జనునె దూఱ?

మానవజ్ఞానదుర్గ్రాహ్యమైన వాని

చిద్విలాసంబు వర్ణింపఁ జెల్లుఁగాక.

ఆ. దీనికతన నెవ్వఁడేని యాత్మప్రవ

ర్తనము సంస్కరించుకొనినఁ జాలు;

అదియె నాశ్రమమున కక్షరలక్షలు

గాఁదలంచి ముదము గాంచువాఁడ.

(అపూర్వ సంఘసంస్కరణము)

# అంకితము

పరుల ధన మాన ప్రాణసంపదల ద్రుంచి

మనుచునుండుట పాతకం బని దలంచు

వార లెందున ధన్యులు. వారికెల్ల

నంకిత మొనర్తు దీని నే నధిక భక్తి

దేశమునశాంతి చేకూరి తేజరిలగ.

– గ్రంథకర్త

# మాతృ వాణి




అక్కటా!తోడి వారల నంటరాక,

కడుపుగొట్టుచు నీరీతి నడలజేసి,

నన్ను దుఃఖాంబుధిని ముంచ నగునె? శుభము,

పూరుషార్థంబు నగునె? యో పుత్రులార!

**– కుసుమకవి.**

# హరిజన శతకము



శ్రీ హరినుత నీదు * శ్రేయంబు మది గోరి
విన్నవించుచుంటి * విశద ముగను
నీ నిజానిజములు * నీలోన గనుమయ్య
ఆలకింపుమయ్య * హరిజనుండ 1

ఆదికాలమందు * నవనిలో జనులెల్ల
నన్నదమ్ములగుచు * నాశ వీడి
చీకు చింత లేక * చిరజీవులైరయా
ఆలకింపుమయ్య * హరిజనుండ 2

ఆ. హక్కు సత్వములును * నధికారమును లేదు
నేను నీవను తెగ * నీల్గు లేదు
మాయబుద్ధి జూడ * మచ్చు కైనను లేదు
ఆలకింపుమయ్య * హరిజనుండ 3

ఆ. ద్రవ్యకాంక్ష సుంత * తలయెత్తగాలేదు
కూడబెట్టి దాని * గొలువలేదు
పాడిపంట వారి * భాగ్య భోగములయా
ఆలకింపుమయ్య * హరిజనుండ 4

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1104**

* * *